



సరదాల సంక్రాంతి

- మూడు రోజుల పాటు జిల్లాలో వేడుకలు
- రేపు భోగి, 14న సంక్రాంతి, 15న కనుమ..
- సొంతూళ్లకు చేరుకుంటున్న ప్రజలు
- రద్దీగా బస్టాండ్లు

సంక్రాంతి వేడుకలను సరదాగా, ఆనందంగా జరుపుకునేందుకు ప్రజలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉల్లాసం, ఉత్సాహం, భక్తిభావాల మేళవింపుగా 13న భోగి పండుగ జరుపుకుంటారు. 14వ తేదీ సంక్రాంతి, 15న కనుమ వేడుకులు జరుపుకుంటారు. మూడు రోజుల పాటు ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోనున్న సంక్రాంతి సంబరాల కోసం తరలివచ్చిన ప్రజానీకంతో సొంతూళ్లు సందడిగా మారాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఈ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. - ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్

7





సింగరేణిలో పేర్లు మార్చేదెప్పుడు?

- ఏళ్ల తరబడి కార్మిక కుటుంబాల ఎదురుచూపు
- డిపెండెంట్ ఉద్యోగాలపైనా తీవ్ర ప్రభావం
- గుర్తింపు ప్రాతినిధ్య సంఘంపైనే భారం
- ప్రభుత్వం కనికరించాలని కార్మికుల వేడుకోలు

మంచిర్యాల, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మారు పేర్ల మార్పు కోసం సింగరేణి కార్మికులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. సింగరేణి కార్మికులకు మారుపేర్ల స్థానంలో సొంత పేర్ల మార్పునకు చర్యలు చేపడతామని 2018లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. సుమారు ఐదేళ్లు గడుస్తున్నా హామీ నెరవేరలేదు. పేర్ల మార్పిడి విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఆ ప్రక్రియ అంతటితోనే నిలిచిపోయింది. సింగరేణి వ్యాప్తంగా మారు పేర్లతో విధులు నిర్వహిస్తున్న వారు ఆరు వేల మంది వరకు ఉంటారని సమాచారం. వీరంతా విధుల్లో చేరినప్పటి నుంచి సొంత పేర్లకు నోచుకోవడం లేదు.

ఏ పేరుతో విధుల్లో ఉన్నారో..

సుమారు 40 సంవత్సరాల క్రితం ఉద్యోగాల్లో చేరిన వారు ఏ పేరుతో విధులు నిర్వహిస్తున్నారో కూడా తెలియని రోజులవి. దానికి తోడు అప్పట్లో అధిక శాతం మంది నిరక్షరాస్యులు సింగరేణి ఉద్యోగాల్లో చేరారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా బరువులు ఎత్తడం, పరుగు పందెంలో పాల్గొని విజయం సాధించిన వారికి సంస్థ నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పించింది. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని ఆ రోజుల్లో ఉద్యోగంలో చేరే సమయంలో సింగరేణి అధికారులు కార్మికులు చెప్పిన పేర్లను నమోదు చేసుకున్నారు. అప్పట్లో గ్రామాల్లో ఇంటి పేరుతో పాటు వారు పని చేసే కుల వృత్తుల పేర్లతో కూడా సంబోధనలు ఉండేవి. ఉద్యోగంలో చేరిన తరువాత గనులపై ఆ పేరే కార్మికుల పేరుగా స్థిర పడింది. అప్పట్లో ఇంటి పేర్లపై పెద్దగా పట్టింపులు లేకపోవడం, పైగా నిరక్ష రాస్యులు కావడంతో తమ పేర్ల గురించి కార్మికులు ఏనాడూ రికార్డుల్లో పరిశీలన చేసుకోలేదు. సొంత పేర్లు రికార్డుల్లో ఎక్కించుకోవాలన్న ఆలోచన కూడా కార్మికులకు రాలేదు. దీంతో దశాబ్దాల తరబడి మారు పేర్లతోనే ఉద్యోగాలు చేస్తున్నారు.

డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభావం..

మారు పేర్లతో ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల పిల్లలపై దాని ప్రభావం పడుతోంది. అప్పటి కార్మికుల పిల్లల్లో ఉన్నత చదువులు చదివిన పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి సర్టిఫికెట్లన్నీ సొంత పేర్లతోనే ఉన్నాయి. తండ్రి పేరులో దొర్లిన తప్పుల కారణంగా పిల్లల చదువుల్లోనూ దాని ప్రభావం పడుతోంది. కాగా సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలకు అవకాశాలు ఉండడంతో మారు పేర్లతో ఉన్న కార్మికుల పిల్లలు కొలువులో చేరేందుకు అడ్డంకిగా మారాయి. అనారోగ్య కారణాలతో కార్మికులు మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన సందర్భంలో తండ్రి పేరులో అక్షర దోషం ఉందనే సాకుతో పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చేందుకు సింగరేణి అధికారులు నిరాకరించిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి కేసులు కొత్తగూడెం కార్పొరేట్ విజిలెన్స్ విభాగం కార్యాలయంలో ఆరు వేలకు పైగా పెండింగులో ఉన్నాయి. ఈ విషయమై గతంలో పలు మార్లు అప్పటి ముఖ్యమంత్రితోపాటు సంస్థ సీఎండీ దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు పరిష్కారం లభించలేదు.

దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు..

దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందోనని వందలాది కార్మిక కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. గత ఏడాది నవంబరులో సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది.

దీంతో ప్రాతినిధ్య సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ అయినా కార్మికుల పక్షాన నిలిచి సమస్య పరిష్కా రం కోసం పోరాడాలనే విజ్ఞప్తులు సర్వత్రా వినిపి స్తున్నాయి. సింగరేణిలో మారుపేర్ల మార్పిడి జరిగితే వందలాది కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ విషయమై దృష్టి

మిగతా 7వ పేజీలో

పెండింగ్ డీఏలు ప్రకటించాలి

గర్మిళ్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజవేణు అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. సమావేశంలో కిరణ్, చంద్రమౌళి, నర్సయ్య, దేవరాజ్, బాపు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సరుకుల పంపిణీ

మంచిర్యాల క్రైం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపాలిటీలో ప్రజారోగ్య, ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న సిబ్బందికి శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఉప్పలయ్య సబ్బులు, నూనె, యూనిఫాంలను, పాదరక్షలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు హరికృష్ణ, భానేష్, ప్రకాష్, కార్మిక సంఘం నాయకుడు సత్యం పాల్గొన్నారు.

క్యాలెండర్ల విడుదల

గర్మిళ్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ వెల్ఫేర్ సంక్షేమాధికారుల సంఘం క్యాలెండర్లను టీఎస్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి శనివారం మంచిర్యాలలోని ఐడీఓసీ కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోసిస్, బీసీ సంక్షేమాధికారి పురుషోత్తంనాయక్, కలెక్టరేట్ కార్యాలయం పరిపాలన అధికారి రాజేశ్వర్, టీఎస్‌జీవో నాయకులు మల్లయ్య, బాపురావు, సతీష్‌కుమార్, కేజియారాణి, సునీత, వెంకటేష్, కుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు దూరంగా పతంగులు ఎగురవేయాలి

గర్మిళ్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకుని విద్యుత్ లైన్లకు దూరంగా పతంగులు ఎగురవేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ల పతంగులు ఎగురవేస్తే పతంగుల మాంజాదారాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. విద్యుత్ తీగలపై పడిన పతంగులను తీసుకోవద్దని సూచించారు.

ఆలయంలో నోములు

లక్సెట్టిపేట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం సంక్రాంతి పండగ వేడుకల్లో భాగంగా మహిళలు ప్రత్యేక నోములు నోచారు. వేకువ జామునే మహి ళలు ఉపవాసాలతో ఆలయంకు చేరకుని భక్తి శ్రద్ధలతో కూడరై నోముతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైద్య శిబిరానికి స్పందన

గర్మిళ్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎంసీసీలోని అంబేద్కర్ కాలనీలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి అనిత మాట్లాడారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి గుండేటి నాందేవ్, జదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జాతర కరపత్రాలు విడుదల

జన్నారం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొనకల్ శివారులో గల వీర్లగుట్టపై వెలిసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతరకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ నెల 19న నిర్వహించే జాతరకు రావాలని ఎమ్మెల్యేను ఆలయ కమిటీ నిర్వహకులు ఆహ్వానించారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు చిలువేరి నర్సయ్య, పర్ల కనకయ్య, సంద కృష్ణ, పిల్లి రవి, చిలువేరి సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

హాజీపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పశువులకు కృత్రిమ గర్భదారణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి శాంతిరేఖ అన్నారు. పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పడ్తన్‌పల్లి గ్రామంలో శనివారం పశు వైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమాలను చేపట్టారు. మూడు నల్లజాతి పశువులకు , 19 ఆవులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స చేసినట్లు తెలిపారు. అలాగే కృత్రిమగర్భదారణ పుట్టిన 14 దూడలకు నట్టల నివారణ మందు ఇచ్చామని చెప్పారు. కొత్త టెక్నాలజీలో భాగంగా పశువుల్లో లింగ నిర్ధారిత వీర్యం చేయడం వల్ల 90 శాతం ఆడదూడలు పుట్టే అవకాశం ఉందని చెప్పారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ ఏ. రవి, గోపాలమిత్ర ఐ రవి, పశువుల యాజమానులు పాల్గొన్నారు.

పశు యజమానికి పరిహారం అందజేత

హాజీపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : లక్సెట్టిపేట రేంజ్ నాగారం ఫారెస్టు బీట్‌లో శుక్రవారం సాయంత్రం అడవిలోకి వెళ్లిన ఆవు దూడపై పులి దాడి చేసి చంపడంతో శనివారం అధికారులు యజమానికి పరిహారం అందజేశారు. స్థానికుల సమాచారం మేరకు శనివారం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సుభాష్ వెళ్లి ఆవుదూడను పరశీలించారు. నాగారాం గ్రామానికి చెందిన గోపతి లక్ష్మయ్య కు చెందిన ఆవుదూడ అని తెలిసింది. ఆవుదూడకు పంచనామా చేసి సంబంధించిన పత్రా లను ఫారెస్టు అధికారులకు అందజే శారు. అటవీ శాఖ నుంచి ఆవు దూడ యాజమాని లక్ష్మయ్యకు రూ. 12 వేల చెక్కును అధికారులు అందజేశారు.

మాల సంఘం మండల కార్యవర్గం

జన్నారం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): జన్నారంలో మాల సంఘం మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా దాముక కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కండ్లె శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా కోడి ఇసాక్, ఉపాధ్యక్షులుగా బోట్ల సంజీవ్, పవన్, ప్రభాకర్, గోపి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా భోజనపు సురేందర్, భూమన్న, కుంబాల రాజన్న, కార్యవర్గ సభ్యులుగా దాసర్ల రాజన్న, తోకల ఎల్లయ్య, మంత్రి రాజు కండ్లే సతీష్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా దేవయ్య, భరత్‌కుమార్, బాలరాజు, మాణిక్యం, సురేష్, పద్మారావును ఎన్నుకున్నారు.

ఇళ్లకు తరలివెళ్తున్న విద్యార్థులు



తల్లిదండ్రులతో కలిసి ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

దండేపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు ఈనెల 11 నుంచి 17 వరకు వారంరోజులు పాటు సెలవులు ఇవ్వడంతో శనివారం ఉదయం నుంచే దండేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్సీ, బీసి హాస్టల్‌కు చెందిన విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఇన్ని రోజులు నిత్యం పుస్తకాలు, పరీక్షలతో కుస్తీపడిన విద్యార్థులకు సంకాంత్రి పండుగకు సెలవు ఇవ్వడంతోనే తల్లిదండ్రులతో ఇంటిబాట పట్టారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

జన్నారం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేండ్లగూడ గ్రామంలో ఉన్న శ్రీసీతారామ దేవాలయంలో గోదాదేవి రంగునాథుల కల్యాణాన్ని వేద పండితులు శనివారం నిర్వహించారు గ్రామానికి చెందిన ఉత్తమ సేవ అవార్డు గ్రహీత కస్తులపురి సాగర్ -వరలక్ష్మి దంపతులు భగవద్గీత పుస్తకాలను అందజేశారు.

చిన్నబూదలో ముగిసిన క్రికెట్ పోటీలు

బెల్లంపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నబూద గ్రామపంచాయతీలోని కాశిరెడ్డి గ్రామ మైదానంలో ఐదు రోజులుగా కేపీఎల్ టోర్నమెంట్ సెషన్, స్పాన్సర్ బై మెడికేర్ మల్టీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఇందిరానగర్ కేపీఎల్ టీం విజేతగా నిలువగా, తాండూర్ సహన ట్రేడర్స్ టీం రన్నర్‌గా నిలిచింది. విజేతల బహుమతి కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, తాళ్లగురిజాల సీఐ అఫ్జలుద్దీన్, మెడికేర్ మల్టీ స్పెసాలిటీ ఆసుపత్రి యాజమాని డాక్టర్ మహేందర్ రెడ్డిలు హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తొంగల మల్లేష్, బత్తుల రవి, సురేష్, సత్యనారాయణ, వేముల కృష్ణమూర్తి, బరిగల రఘు, ముత్తెమురళి, గోపాల్, రాజేశం, బాలకృష్ణ, శ్రీనివాస్, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.



ట్రోఫీ గెలుచుకున్న ఇందిరానగర్ కేపీఎల్ జట్టు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

శ్రీరాంపూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): వాహన డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆటో, లారీ డ్రైవర్లకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాహనాదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలన్నారు. తొందర పాటుతో నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. దీనివల్ల ప్రాణాలు పోవడం, క్షతగాత్రులు కావడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాల న్నారు. వాహనాలకు చెందిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐలు సంతోష్, లక్ష్మీప్రసన్న, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ తదితరులు



లస్సర్ విజిలింగ్ డక్స్

విహంగాల పండుగకు వేళాయే..

- ఈనెల 17నుంచి 19వరకు బర్డ్‌వాక్ ఫెస్టివల్
- కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో మూడు వేల రకాలకు పైగా పక్షులు
- ఫెస్టివల్‌లో వంద మందికి పైగా పాల్గొననున్న పక్షిప్రేమికులు

6

ఆకట్టుకున్న చుక్కల ముగ్గులు

మందమర్రిటౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) జిల్లాలోని పలు చోట్ల శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన చుక్కల ముగ్గులు ఆకట్టుకున్నాయి. మందమర్రి టౌణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శ్రీవచ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ లకు సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డితో కలిసి సీఐ బహుమతులు అందిం చారు. న్యాయ నిర్ణేతలుగా సీఐ సతీమణి రజనీ, ఎస్ఐ సతీమణి హారికప్రియ, ఉపాధ్యాయురాలు యశోదలక్ష్మి వ్యవహరించారు. ప్రథమ విజేతకు రూ. 5 వేల పట్టుచీర , రెండో బహుమతి రూ. 3 వేల పట్టు చీ ర, మూడో బహుమతి రూ. 2 వేల పట్టు చీరను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చంద్రకాంత్, శ్రీకాంత్, వెంకటస్వామి, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

బెల్లంపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండగను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి స్త్రీశక్తి ఆధ్వర్యంలో శనివారం 10,11 వార్డుల్లోని మహిళలకు లయన్ దీకొండ రాజలింగు ఇంటి ముందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి లక్ష్మీ, రెండవ బహుమతి శృతి, మూడవ బహుమతి నిఖిల గెలుచుకున్నారు. ఐదుగు రికి కన్సోలేషన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్‌లు చంద్రశేఖర్, శ్రీలత, కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, శ్రీధర్, రమేష్, రాజలింగు, శ్రీధర్‌బాబు, మంగ, , సుజాత, లయన్స్‌క్లబ్ సభ్యులు సత్యనారాయణ, రాజన్న, రాజలింగం, ప్రభాకర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

గర్మిళ్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్డులో ఉన్న హరినిలయ విల్లాస్ ప్రాంగణంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. 70 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. వాణి మొదటి బహుమతి రూ. 5 వేలు, రాజమణి రెండవ బహుమతి రూ. 3 వేలు, కవిత మూడో బహుమతి రూ. 2 వేలు, నాలుగు కన్సోలేషన్ బహు మతులు వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు భాగ్యలక్ష్మీ, సువర్ణ, మణిమాల, లయన్ మధుసూదన్‌రెడ్డి, సూరజ్‌రావు, హరినిలయ మేనేజ్‌మెంట్ సభ్యురాలు శ్యామలాదేవి, రజనీరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



జనవరి నెల కూపన్ నంబర్ - 1

పాఠకుని పూర్తి పేరు	:	....
డోర్ నెంబరు	:	....
వీధి పేరు	:	....
గ్రామం / పట్టణం	:	....
మండలం	:	....
జిల్లా	:	....
పోస్టల్ పిన్‌కోడ్	:	....
ఫోన్ నంబర్	:	....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది జనవరి నెల మొదటి కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి రెండు నెలలు అయిన తర్వాత మొత్తం 6 కూపన్లను రెండు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా
ఆంధ్రజ్యోతి బిల్డింగ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ,
మానేర్ బైపాస్ రోడ్, తీగల వంతెన దగ్గర, కరీంనగర్.
సెల్ : 99854 11271, 99854 11274

ప్రజా సేవే పోలీసుల ధ్యేయం



మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

వేమనపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సేవే పోలీసుల ధ్యేయమని డీసీపీ భాస్కర్ అన్నారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లోని నిరుపేదలకు ఇటీవల నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్‌లు నిర్వహించగా శనివారం నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ వారికి కళ్లద్దాలను అందజేశారు. ఆపరేషన్‌లు చేసిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ అభిషే క్‌ను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మండలంలోని 60 మందికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో పంపించి ఉచితంగా ఆపరేషన్‌లు చేయించామని చెప్పారు. మారుమూల గ్రామాల్లోని ప్రజల సంక్షేమానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. గతంలో మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లోని ప్రజలకు దుప్పట్ల పంపిణీ, నిత్యవసర సరుకుల పంపిణీ, యువకులకు క్రీడా కిట్‌లు పంపిణీ చేశామని తెలి పారు. ఈ సందర్భంగా ఆపరేషన్‌లు చేయించుకున్న వారు పోలీసులకు, వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, పోలీసులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి



శుభోదన్(ఫైల్)

దండేపల్లి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం కన్నెపల్లిలోని శ్రీవేంకటేశ్వర కాటన్ మిల్లులో శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని గాయాకాంబ్లే శుభోదన్ (38)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఊట్నూర్ మండలం నర్సాపూర్ (బి) గ్రామానికి చెందిన శుభోదన్ రెండు నెలల క్రితం మిల్లులో డ్రైవర్‌గా చేరాడు. శనివారం శుభోదన్ పత్తి కుప్పవద్ద కూర్చుని ఉన్న సమయంలో ట్రాక్టర్ నడుపుతున్న మరో డ్రైవర్ అతడిని గమనించకుండా వాహనంతో ఢీకొట్టాడు. తీవ్ర గాయాలతో శుభోదన్ మృతి చెందాడు. కుటుం సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



భానుప్రసాద్(ఫైల్)

తాండూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండల కేంద్రంలోని రేచిని రోడ్డు రేపల్లెవాడ మధ్యలో రైలు కింద పడి ఉప్పట్ల భానుప్రసాద్(26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రామగుండం జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో రేపల్లెవాడ మధ్యలో ఉన్న రైలు పట్టాలపై మృతదేహం ఉందని సమాచారం రావడంతో వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించి కిష్టంపేట గ్రామానికి చెందిన ఉప్పట్ల భాను ప్రసా ద్‌గా గుర్తించారు. అతడు సెంట్రింగ్ పనులు చేసేవాడని తెలిపారు.

ఇద్దరి బైండోవర్

కన్నెపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి గ్రామంలో గతంలో కోడి పందాలు నిర్వహించిన చంద్రగిరి రాజేష్, కారం సంతోష్‌లను శనివారం బైండోవర్ చేసినట్లు కన్నెపల్లి ఎస్ఐ గంగారాం తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడి పందాలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అవగాహన

కన్నెపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీగాం గ్రామంలో శనివారం రాత్రి సైబర్ నేరాలపై కన్నెపల్లి ఎస్ఐ గంగారాం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందం సభ్యులు సైబర్ నేరాలు, గంజాయి నివారణ, తదితర వాటిపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా ఆపద వస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి

తాండూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): రేచిని రైల్వేస్టేషన్ రోడ్డులోని సేవా జ్యోతి శరణాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవిమల్లేశం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు స్వప్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విహంగాల పండుగకు.. వేళాయే..



మనిషి నిద్ర లేవక ముందే ప్రకృతి మేలుకుంటుంది. సూర్యుడు లేలేత అరుణ కిరణాల వెచ్చదనం వెలుగులను ప్రసాదిస్తుంది. పక్షుల కిలకిల రావాల సవ్వడి సంగీత జరిలా వినిపిస్తుంది. మనసుపెట్టి చూడాలే గాని ప్రకృతి ఒక సంగీత, సాహిత్య నిలయం. అలాంటి నిలయంలోని అనుభూతులను పర్యటకులకు చూపించేందుకు జిల్లా అటవీశాఖ కొన్నేళ్లుగా చేస్తున్న ప్రయత్నమే బర్డ్‌వాక్ ఫెస్టివల్. ప్రకృతి పక్షి ప్రేమికుల కోసం బర్డ్ వాక్ ఫెస్టివల్ పేరిట ఈనెల 17, 18, 19 తేదీల్లో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

◆ పెంచికలపేట

- ఈనెల 17నుంచి 19వరకు బర్డ్‌వాక్ ఫెస్టివల్
- కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో
- మూడు వేల రకాలకు పైగా పక్షులు
- ఫెస్టివల్‌లో వంద మందికి పైగా పాల్గొననున్న పక్షిప్రేమికులు



రెడ్డి రుఫీనా పక్షులు

కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలో మూడో బర్డ్‌వాక్ ఫెస్టివల్ ప్రారంభం కానుంది. సుమారు 300రకాల పక్షులను చూసేందుకు రాష్ట్రంలోని పలుప్రాంతాల నుంచి పక్షిప్రేమికులు ఇక్కడికి రానున్నారు. ఈ ఫెస్టివల్‌లో కాగజ్‌నగర్, సిర్పూర్(టి), పెంచికలపేట, బెజ్జూరు రేంజ్ పరిధిలోని పక్షులను చూసేందుకు అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగజ్‌నగర్ అటవీప్రాంతం పరిధిలోని ఎల్లూరు బొక్కివాగు పరిసరప్రాంతాలు, చెడ్వాయి ఉచ్చమల్లవాగు ప్రాజెక్టు వీటితోపాటు పొడుగు ముక్కు రాబందుల ఆవాసాప్రాంతం పాలరాపు గుట్ట తదితర ప్రాంతాలు, బెజ్జూరు రేంజ్ పరిధిలోని గొల్లబాయి చెరువు పరిసర ప్రాంతాలను చూపించేందుకు అధికారులు నిర్ణయించారు.



పెంచికలపేటలోని పాలరాపు గుట్ట

● **పరిమిత పాసులు మాత్రమే..**

2019సంవత్సరంలో ఈ ఫెస్టివల్‌ని మొట్టమొదటిసారిగా ఆసిఫాబాద్ జిల్లాలో ప్రారంభించారు. కానీ కొన్ని కారణాల వల్ల మూడు సంవత్సరాలుగా పక్షుల పండుగను అధికారులు ఇక్కడ నిర్వహించడం లేదు. తిరిగి మళ్లీ ఇప్పుడు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో జరిపిన రెండు ఫెస్టివల్స్ కూడా లెక్కకు మించి ఔత్సాహికులు రావడంతో ఇటు అధికారులకు, ఔత్సాహికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఈసారి ఈ ఫెస్టివల్ పడక్బందీగా నిర్వహించేందుకు అధికారులు లిమిటెడ్ పాసులను అందిస్తున్నట్లు సమాచారం. ఒక్కొక్క పాస్ ధర రూ.2500లుగా నిర్ణయించారు. ఇందులో అటవీప్రాంతంలోని పక్షులను చూడడాటానికి వాహనం, భోజన సదుపాయం, రాత్రి బస కూడా అటవీ అధికారులు అందించనున్నారు. వచ్చిన ఔత్సాహికులను 25మందిగా గ్రూపులు ఏర్పాటు చేసి ఒక ప్రాంతం తరువాత మరొక ప్రాంతం మొత్తం నాలుగు రేంజ్ పరిధిలోని అటవీప్రాంతాల్లోకి తీసుకెళ్తారు. ఈ ఫెస్టివల్ 17న సాయంత్రం ప్రారంభమై 18నుంచి 19వ తేదీ ఉదయం ముగుస్తుంది.

ఏర్పాట్లు చేస్తున్నాం..

- బొబాడే సుశాంత్ సుఖదేవ్, ఎఫ్‌డీవో



మూడవ బర్డ్ వాక్ ఫెస్టివల్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఔత్సాహికులు కాగజ్‌నగర్ డివిజన్ ఆఫీస్‌కు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వివరాలు ఎఫ్‌డీవో కాగజ్‌నగర్ (9346212281), ఎఫ్ఆర్వో పెంచికలపేట(9000003429), ఎఫ్ఆర్వో బెజ్జూరు (8328619863), వైల్డ్ ఫొటోగ్రాఫర్(9550005343) సంప్రదించి నమోదు చేసుకోవాలి.

హ్యాండ్‌బాల్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్ర జ్యోతి): స్థానిక క్రీడాపాఠశాల మైదానంలో శనివారం హ్యాండ్‌బాల్ కోచింగ్ ప్రారంభం అయింది. ఈ కోచింగ్ ఏడు రోజుల పాటు జరుగు తుందని కోచ్ అరవింద్, హెచ్ఎం జంగు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్‌రావు, రమేష్ తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

పెంచికలపేట, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేరగూడ, కమ్మర్‌గాం గ్రామాల్లో శనివారం వృద్ధులకు అటవీశాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీచేశారు. గ్రామస్థులకు అడవిలో జరిగే అగ్నిప్రమాదాలు, నివారణ చర్యలు తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్వో జమీల్‌అహ్మద్, ఎఫ్ఎస్‌వో జగన్మోహన్‌గౌడ్, సతీష్, విజయలక్ష్మి గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

జైపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీవీ క్రికెట్ పోటీలను ఎస్సై శ్రీధర్‌తో పాటు ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఫయాజుద్దీన్‌లు మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పదవీ కాలం ఏడాది పూర్తయిన సందర్భంగా మండలంలో పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటిబహుమతి రూ.30,016, రెండో బహుమతి రూ.15,016 అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సైతో పాటు ఈడీని సన్మానించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ అనిల్‌కుమార్, నాయకులు తిరుపతి, రాజ్, రమేష్, శివ, మనోహర్, వెంకటేష్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీకాంత్, నాగరాజు, శేఖర్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ

చెన్నూరు: మండలంలోని కిష్టంపేట గ్రామంలో బాల గణేస్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శనివారం ఎస్ఐలు సుబ్బారావు, వెంకటేశ్వర్‌రావులు ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వహకులు జాడి శ్రావణ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మందమర్రిరూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సారంగపల్లి గ్రామంలో శనివారం పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అబ్బు, మాజీ సర్పంచు కమల్ మనోహర్‌లు పార్టీలో చేరిన జాఫర్ నవాబ్‌అలీ, నవాజ్ అఫ్రోజ్, శంకర్‌కు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్

తాండూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : వాసవీ క్లబ్ 107 జిల్లా సంయుక్త కార్యదర్శిగా తాండూర్‌కు చెందిన క్లబ్ సభ్యుడు సిర్ప శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ జిల్లా గవర్నర్ ఇల్లందుల కిశోర్ నియామ కపత్రం అందించారు.

ఉచిత కంటి ఆపరేషన్

చెన్నూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణంలోని బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు బండారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం 12 మందికి ఉచిత కంటి ఆపరేషన్‌లు నిర్వహించినట్లు వైద్యుడు అభిషేక్ చిందం తెలిపారు. వైద్యుడు మాట్లాడుతూ మహాదేవాపూర్ మంలం పలుగుల గ్రామానికి చెందిన 12 మంది నిరుపేదలకు ఆపరేషన్ ద్వారా ట్రస్టు కంటి వెలుగులను ప్రసాదించిందన్నారు.

కళాకారులకు విరాళం

భీమారం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : భీమారం మండంలోని పోతనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంకుశాపూర్ గ్రామంలోని చిరుతల రామాయణం కళాకారులకు పోలంపల్లి మాజీ సర్పంచు దర్శనాల రమేష్ రూ. 20,116 విరాళాన్ని శనివారం అందజేశారు. రామాయణంలోని ఘట్టాలను ఆకట్టుకునేలా ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో అంగడి బాలాజీమోహన్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



వేడుకలకు హాజరైన విద్యార్థులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలుచోట్ల శనివారం ముందస్తు సంక్రాతి వేడకలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని అభ్యాస పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పతంగులు, రంగవల్లులతో కన్నుల పండగగా తీర్చిదాద్దారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాన సుధతి మాట్లాడుతూ సంప్రదాయలకు అద్దంపట్టేలా సంక్రాంతి నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాలచైర్మన్ వెంకటేశ్వర్‌రావు, కరెస్పాండెంట్ గిరిష్ కుమార్, శ్రీతని, సితార, రోహిణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

లక్షెట్టిపేట: పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాళ్ళు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులువేశారు. అనంతరంభోగి మంటలను వేసి సంతోషాల నడుమ ముందస్తు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశ్విని, డీన్ శ్రీనివాస్, పిఐపటి ఇంచార్జ్ శిరీష, శైలజ, కిషన్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడికి సన్మానం

వాంకిడి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): బీజేపీ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన చిదారులనరేష్‌ను శనివారం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సదాశివ్, విశాల్, వేణు, గణేష్, ఉమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ముగ్గుల పోటీలు

బెజ్జూరు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే విద్యాలయంలో శనివారం ముగ్గులపోటీల్లో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేశారు. అలాగే చిన్నారులు పతంగులు ఎగురవేశారు.

ఘనంగా ఓబన్న జయంతి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో శనివారం సంచార జాతుల సంక్షేమం కోసం పోరాటం చేసిన ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లావెనకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి పురుషోత్తం నాయక్ ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో అధికారులు రాజేశ్వరి, రాజేశ్వర్, వడ్డెర కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

తాండూర్:మండలకేంద్రంలో శనివారం ఓబన్న జయంతిని వడ్డెరసంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికిఅతిథిగా హాజరైన మంచిర్యాల జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రేపాక రమేష్, మాజీ జెడ్పీటీసీ సాలిగాం బానయ్య, నాయకులు చంద్రశేఖర్, మల్లయ్య, గంగరాజు, రాజశేఖర్, దాసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్

శ్రీరాంపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఎస్సీ, ఎస్టీఉద్యోగుల సంక్షేమసంఘం (140/2018) క్యాలెండర్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో కార్యక్రమం జరుగగా, సంఘంప్రధానకార్యదర్శి అంతోటి నాగేశ్వర్‌రావు, కేంద్రకోశాధికారి జిమిడి మల్లేష్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు దేగల ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి నక్క సుమన్, వివిధ ఏరియాల అధ్యక్ష, కార్యదర్శులు, కేంద్రకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు

రెబ్బెన, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎస్‌వోటు జీఎం రాజమల్లు అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్‌లకు పదోన్నతులు, హోదాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ కూడా మహిళ ఉద్యోగులకు సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

శ్రీరాంపూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బెల్లంపల్లిరీజియన్ ప్రచారకార్యదర్శిగా గుంపుల సారయ్యను నియమిస్తూ ఆసంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు దేవిసత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి సమ్ము రాజయ్య శనివారం ఉత్తర్వులు జారీచేశారు. సారయ్య గతంలోతెలంగాణ ఉద్యమంలో విస్తృతంగా పాల్గొన్నారు. డిస్మసల్ కార్మిక సంఘానికి నాయకత్వం వహించారు. తెలంగాణ ఐక్య సంఘాలు, తెలంగాణ ప్రజాఫ్రంట్‌లో పనిచేశారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

శ్రీరాంపూర్, జనవరి 11(ఆంధ్ర జ్యోతి): కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి ఎండీ అక్బర్‌అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముస్కె సమ్మయ్య అన్నారు. కాంట్రాక్ట్‌కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జీఎం కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 22న జరిగిన సమ్మె సందర్భంగా యాజమాన్యంతో జరిగిన ఒప్పందాలను అమలు చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జీఎం ఎల్‌వి సూర్యనారాయణకు అందించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, బ్రాంచ్‌అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, ఉపాధ్యక్షులు రాచర్ల చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

లాకర్ సౌకర్యం కల్పించాలి: ఐఎన్‌టీయూసీ

శ్రీరాంపూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు లాకర్ సౌకర్యం కల్పించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అన్నారు. ఆర్కే7గనిపై శనివారం బాయిబాట కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. రెస్ట్‌రూమ్స్ పరిశుభ్రంగా లేవని, మైనింగ్ సిబ్బందికి వసతులు సక్రమంగా లేవని తెలుసుకొని ఆయా సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గరిగె స్వామి, తిరుపతి రాజు, భీంరావు, రాకేష్ రెడ్డి, శ్రీకాంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రెండు అవార్డులు

జైపూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్‌కేంద్రానికి రెండు అవార్డులు వచ్చినట్లు ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్ రావు శనివారం పేర్కొన్నారు. ఈనెల10న మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారు గోవాలో నిర్వహించిన వాటర్ అప్టిమైజేషన్ అవార్డ్స్ 2025వేడుకల్లో సింగరేణి థర్మల్‌విద్యుత్ కేంద్రానికి 500 మెగా వాట్లు ఆపైన బొగ్గుతో నడిపే పవర్ ప్లాంట్ల కేటగిరీలో బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ అవార్డు, బెస్ట్ జీరో లిక్విడ్ డిశ్చార్జ్ ప్లాంట్‌ల కేటగిరిలో బెస్ట్ జీరో ల్విక్ డిశ్చార్జ్ ప్లాంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించినట్లు తెలిపారు.

ఈ అవార్డులను జీఎం ఈఅండ్ఎం అధికారులు రఘురామిరెడ్డి, శ్రీనివాసులు అందుకున్నట్లు తెలిపారు. అవార్డులు రావడంతో సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ సత్యనారాయణరావులు ఉద్యోగులను అభినందించినట్లు తెలిపారు.



గోవాలో జరిగిన వేడుకల్లో అవార్డు అందుకుంటున్న ఎస్టీపీపీ అధికారులు

కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టాం: ఏఐటీయూసీ

మందమర్రిటౌన్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టామని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్రసత్యనారాయణ, ఏరియా కార్యదర్శి బీమనాథుని సుదర్శన్ పేర్కొన్నారు. శనివారం ఏరియాలోని కేకే5గనిపై కార్మికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సొంతింటికల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు. ఐఎన్టీయూసీ ప్రతిపక్షసంఘంగా ప్రభుత్వం ఇచ్చినహామీలను అమలుచేయిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచి జాయింట్‌సెక్రెటరి కంది శ్రీనివాస్, గాండ్లసంపత్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

● బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఖైరిగూడ ఉపతలగని వద్ద క్యాంటీ న్‌ను సందర్శించారు. ఉద్యోగులకు అందిస్తున్న అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, ఎస్‌వోటు జీఎం కె రాజమల్లు, పీవో ఎం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

సరదాల సంక్రాంతి



మూడు రోజుల పండుగ సంక్రాంతి వేడుకలకు ప్రజలు ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం భోగితో పండుగ ప్రారంభం కానుంది. జిల్లాలోని పల్లె, పట్టణ ప్రాంతాల్లో సంక్రాంతి వేడుకలు ఆనందంగా జరుపుకోకున్నారు. వ్యవసాయ రంగంలో ఆరుగాలం శ్రమించిన రైతన్న ధన ధాన్యాలను ఇంటికి తరలించే కాలం, డబ్బు, ఇంటి నిండా ధాన్య రాశులతో తులతూగే సమయంలో అన్నదాత ఆనందం పిల్లాపాపలతో, కుటుంబ సభ్యులు బంధుగణం కలిసి ఉత్సహంతో జరుపుకునే పండుగ. రైతన్న ఇంటా నిండైనా పండగ అనుబంధాల కలయిక సంక్రాంతి సంబరం.



నస్పూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాలకు ప్రజలు సిద్ధమయ్యారు. ప్రజలు సంక్రాంతిని (13న భోగి, 14న సంక్రాంతి, 15న కనుమ) మూడు రోజుల పాటు ఆనందంగా జరుపుకుంటారు. సంక్రాంతి పండగ అంటేనే పిండి వంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలి పటాల, కోడి పందాల సందడితో పల్లె, పట్టణా ప్రాంతాలు కొలహాలంతో పండగ వాతావరణం నెలకొంటుంది. పండగ వెనుక అనేక పురాణ, శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. సంక్రాంతి పండగకు ఊరు వాడా సంబరాలు, కొత్త కోడళ్ల, కొత్త అల్లుళ్లకు ప్రత్యేకం. కుటుంబ సభ్యుల అనుబంధాలకు, ఆప్యాయతలకు సంక్రాంతి నిదర్శనంగా నిలుస్తోంది. మూడు రోజుల పాటు లోగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలు, మామిడి తోరణాల అలంకరణతో కళకళలాడుతాయి. పేద, ధనిక తారతమ్యం లేకుండా స్థోమతను బట్టి పండగను ఉత్సహంగా జరుపుకుంటారు. పండగకు ముందు ఇళ్ళను అలంకరణ, మామిడి తోరణాలు, బంతి పూల దండాలతో ముస్తాబు చేస్తారు. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంటా పిండి వంటకాలతో ఘుమఘుమలాడుతాయి. పిండి వంటకాలో ఇంటిల్లిపాది, ఇరుగు పొరుగు వారందరు అరిసెలు, సకినాలు, గారెలు, లడ్డూలు తదితర వాటిని తయారు చేస్తారు. పండగకు వారం రోజుల ముందుగానే పిండి వంటల తయారీలో మహిళలు నిమగ్నమవుతారు.

హరిదాసులు..

పల్లెల్లో గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల నగర సంకీర్తనల సందడి గొబ్బిళ్లతో అలంకరణలతో పల్లె, పట్టణ వాకిళ్ళు చూడ ము చ్చటగా కనిపిస్తాయి.



హరిదాసులు రామనామంతో తెల్ల వారు జామునే ఇళ్ళ ముందుకు వస్తారు. చేతిలో చిరుతలు, మరో చేతిలో తంబుర వాయిద్యం తలమీద గుమ్మడి కాయ ఆకా రంలో అక్షయ పాత్రను పెట్టుకు ని నగర సంకీర్తనకు చేస్తారు. ధనుర్మాస నెల రోజులు పాటు హరిదాసుల సందడితో పల్లె, పట్టణా ల్లో సంక్రాంతి పండగల సంస్కృతిని, సంప్రదాయాలకు అద్దం పడుతుంది.

ముత్యాల ముగ్గులు..

మహిళల సృజనాత్మకకు సంక్రాంతి పర్వదినం వేదిక అవుతోంది. సంక్రాంతి వస్తుందం టే వివిధ రకాల ముత్యాల ముగ్గులు ఇళ్ళ వాకిళ్ళకు సరికొత్త అందాన్ని తెచ్చి పెడుతాయి. ఇంటి ముందు ముగ్గులు వేయడానికి మహిళలు పోటీ పడతారు. ఇంటి ముందర కళ్లాపి చల్లి ముగ్గు వేసి అందులో రంగులను నింపి ఆవు పేడతో తయారు చేసిన గొబ్బిమ్మలను, రేగుపండ్లను, ధాన్యం పెడుతారు. పండగ వేళల్లో ఊరువాడ ఎక్కడ చూసిన రంగులతో నిండిన ముత్యాల ముగ్గులు కనిపిస్తాయి.

పతంగులతో సంబరం..

చిన్నారుల నుంచి పెద్దల వరకు గాలిపటాల ఎగురవేయడంలో పోటీ పడుతారు. పతంగులకు వినియోగించే నూలు ధారం వివిధ రకాల్లో మార్కెట్‌లో లభిస్తోంది. మాంజా దారం వలన మనుషులకు, పక్షులకు ప్రమాదాలు జరుగుతున్నందున అమ్మకాలను ప్రభుత్వం నిషేధించింది. ప్రస్తుతం మార్కెట్‌లో నూలు ధారం చరఖాలు రూ. 20 నుంచి రూ. 800 వరకు, క్లాత్ పతంగులు రూ. 600 నుంచి 800 వరకు, పేపర్ పతంగులు రూ. 5 నుంచి 300వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

మార్కెట్‌కు సంక్రాంతి శోభ..

సంక్రాంతి పర్వదినం సందర్భంగా జిల్లాలోని మార్కెట్‌ల్లో పండగ సందడి నెలకొంది. జిల్లాలోని ప్రధాన పట్టణాల తోపాటు మండల కేంద్రాల్లో మార్కెట్లు వ్యాపార కేంద్రాలు కళకళలాడుతున్నాయి. సంక్రాంతి పండగ సంబంధించిన నోముల సామగ్రి, పతంగులు, దారం, చరఖాలు, పూలు, రేగుపండ్లను ముగ్గులకు కావాల్సిన రంగుల కొనుగోళ్ళతో మార్కెట్లో బిజీబీజీగా మారింది. నోము పూజ లకు వినియోగించే చక్కర చిలుకలు కిలో రూ. 150, దారాలు, స్వీట్లు, ఇతర పూజా సామగ్రి రూ. 100 నుంచి 150 వరకు, బంతి పూలు కిలో రూ. 100, ముగ్గుల రంగులు కిలో రూ.15 నుంచి 20 వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. గుమ్మడికాయ రూ. 120, బూడిద గుమ్మడి రూ. 100 నుంచి 150వరకు లభిస్తున్నాయి.



దండేపల్లిలో కనుమ రోజున మహిళలు ప్రత్యేక పూజలు (ఫైల్)



పండుగకు ప్రత్యేక బస్సులు..


సంక్రాంతి సందర్భంగా స్వగ్రామాలకు వచ్చే వారు, వెళ్లే ప్రయాణికులను ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. హైదరాబాద్ జేబీఎస్ నుంచి జిల్లాకు రద్దీకి అనుగుణంగా సర్వీసులను నడుపుతుంది. దూర ప్రాంతాలకు వెళ్ళిన వారు స్వగ్రామాలకు చేరడానికి బస్సులను ఏర్పాటు చేశారు. పండగ సంబరాల్లో పాల్గొని తిరుగు ప్రయాణం చేసే ప్రయాణికులకు 15 నుంచి 20వ తేదీ వరకు బస్సులను నడిపిస్తోంది.



ధరల మోత..

నస్పూర్: సంక్రాంతి పండుగ సందర్భంగా పిండి వంటలు ఎక్కువగా చేస్తారు. సకినాలు, అరిసెలు, గారెలు తదితర తయారీలో ఇంటిల్లిపాది బీజీగా ఉన్నారు. పిండి వంటల తయారీకి అవసర మైన సరుకుల కొనుగోలులో ప్రజలు నిమగ్నమయ్యారు. నిత్యావసర సరకుల ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకున్నాయి. మార్కెట్‌లో 15 లీటర్ల నూనె డబ్బా ధర రూ. 2,180, ప్యాకెట్లు రూ. 140 నుంచి 145 వరకు, శనిగ పప్పు కిలో రూ. 90, నువ్వులు కిలో రూ. 170 నుంచి 180 వరకు, బెల్లం కిలో రూ.60, పెసర పప్పు కిలో రూ. 110 నుంచి 120 వరకు, పల్లీలు కిలో రూ. 130 నుంచి 150 వరకు ఉన్నాయి. ఇదిలా ఉండగా సకినాల తయారీకి బియ్యం నాన బెట్టి ఉదయమే గిర్ని వద్దకు వెళ్ళి పిండి పట్టించాల్సి ఉంటుంది. సకినాల పిండి కిలోకు రూ. 20, ఇతర పిండికి రూ. 15 ధరలున్నాయి. శనిగ పప్పు పల్లీలు, పండి వంటల తయారు అవసర మైన సరకులను కొనుగోళ్ళతో ఆయా ప్రాంతాల్లోని వ్యాపార కేంద్రాల వద్ద సందడి నెలకొంది.





పిండి వంటలు ప్రత్యేకం..
అక్కల శకుంతల, మాజీ ఎంపీపీ, దండేపల్లి



సంక్రాంతి పండుగకు ప్రతీ యేటా తప్పనిసరిగా పిండి వంటలు చేయాల్సిందే..సకినాలతో పాటు అరిసెలు, గారెలు, మురుకులు, పిండి వంటలను తయారు చేస్తుంటాము. పిండి వంటలు తయారు చేసే క్రమంలో ఇరుగు పొరుగును పిలుచుకోవడం, వాళ్ల ఇంట్లో తయారీ సమయంలో మేము వెళతాం.

సంక్రాంతిని సంబరంగా జరుపుకుంటాం..
దుర్గం జ్యోతిలక్ష్మి, గృహిణి, బెజ్జూరు



సంక్రాంతికి ఇంట్లో అనేక రకాల పిండి వంటకాలను తయారు చేసుకుంటాం. ఇంట్లో కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతాం. నాకు అనేక రకాల పిండి వంటలు తయారు చేయడం వచ్చు. బంధువులతో పండుగను సంతోషంగా జరుపుకుంటాం.

భోగ భాగ్యాల భోగి..

మూడు రోజుల పం డుగలో మొదట భోగీ పండగను ఇంద్రుడి ప్రీతి కోసం జరుపుకుంటారని అభిప్రాయపడుతారు. గోపికలు ఆచరించిన కాత్యాయని వ్రతాన్ని గోదా దేవి నియమ నిష్ఠలతో ఆచరించి భగవంతుని అనుగ్రహం పొందుతుంది. గోదాదేవిని రంగనాథ స్వామి స్వీకరించిన శుభ దినమే భోగీ పండగ. వామనావతారంలో ఉన్న మహావిష్ణువు పాతాలానికి తొక్కిన బలి చక్రవర్తి ఏడాదికి ఒకసారి భువిపై వచ్చేది కూడా భోగీ అని మరో కథ ప్రచారం ఉన్నది. బలి చక్రవర్తిని ఆహ్వానించే క్రమంలో వేసిన మంటలు కాలనుగుణంగా భోగీ మంటలుగా మారినట్లు చెబుతున్నారు. చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున చలి నుంచి తట్టుకునేందుకు భగభగమంటలు వేయడం వలన భోగీ మంటలుగా పేరుగాచింది. ఆ మంటల సెగలో నీటిని కాచుకుని ఆ నీటితో స్నానం చేసి కొత్త దుస్తులు ధరిస్తారు. భోగి పండ్ల పేరిట దేవుడికి నైవేద్యం పెట్టి ఇరుగు పొరుగు మహిళలకు శనగలను వాయనంగా అందజేస్తారు. చిన్న పిల్లలకు చిల్లర నాణేలతో దిష్టి తీసివేయడం, పిల్లలపై పడిన చెడు దృష్టి తొలిగిపోతుందని నమ్ముతారు.

సంక్రాంతి..

సంక్రాంతి సందర్భంగా పల్లెల్లో, పట్టణాల్లో పండగ సంబరం, వాకిళ్ళలో రంగు రంగుల ముత్యాల ముగ్గులు, ఇం టిల్లిపాది కుటుంబ సభ్యులతో ఆనందో త్సవాల మధ్య సందడి ఉంటుంది. శా స్త్రం ప్రకారం 27 నక్షత్రాలు, నక్షత్రానికి నాలుగు పాదాలు, మొత్తం 108 పాదాలు, ఆ పాదాలను 12 రాశులుగా విభజిస్తే సూర్యుడు నెలకో రాశిలోకి వెళతాడు. జనవరి నెలలో సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం వలన మకర సంక్రాంతిగా పిలుస్తారు. ఉపాధి కోసం వెళ్ళిన కూలీలు, వ్యాపారులు, ఉద్యోగాలకు వెళ్ళివారు కుటుంబాలతో సహా పండగ సంబరాల్లో పాల్గొనడానికి స్వగ్రామాలకు చేరుకుంటారు. దీంతో పల్లె నిండ సంక్రాంతి సంబరంతో సంబరాలు నిండుతనం చేరి పల్లెలు అనుబంధాల కలయికతో కళకళలాడుతోంది.

కనుమ పండుగ..

సంక్రాంతి పండుగకనుమతో ముగుస్తుంది. వ్యవసాయ రంగంలో కష్ట, సుఖాల్లో తోడూ నీడగా నిలిచిన పశువులకు ప్రత్యేకంగా పూజించి ఆరాధిస్తారు. రైతులు పండుగ రోజున పశు సంపదను అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు.



ఇంటింటా పండివంటల సందడి

దండేపల్లి/భీమిని/బెజ్జూరు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణాల్లో సంక్రాంతి పండుగ వచ్చివదంటే ఏ ఇంట్లో చూసినా పిండి వంటలు ఘుమఘుమలే కనిపిస్తుంటాయి. చకినాలు, గారెలు, అరిసెలు, నువ్వుల లడ్డులు, మురుకులు, కారప్పూస, జంతికలు,చేగోడీలు, రవ్వ లడ్డులు, కారా బూంది, బూంది లడ్డూలను మహిళలు తయారు చేస్తున్నారు. మూడు రోజుల సంక్రాంతి పండుగ కోసం పిండి వంటల తయారీలో మహిళలు బిజిబిజీగా కనిస్తున్నారు. ఇంటిల్లిపాది పిండి వంటలు తయారు చేయడంలో నిమగ్నం కావడంతోపాటు ఇరుగు, పొరుగు, కాలనీ వాసులు, బందు, మిత్రులను ఆహ్వనిస్తారు. మరికొందరు ఉరుకులు, పరుగుల జీవితంలో ఇంట్లో వంటకాలు చేసుకోవడం తగ్గించి మార్కెట్లో దొరికే వాటిపైనా ఆధారపడుతున్నారు. ఇంట్లో మూకుడు పెట్టాలని, పిండి వంటలు చేయాలని వస్తున్న సంప్రదాయం ప్రకారం పలువురు మహిళలు పది రోజులుగా పిండి వంటలు చేస్తున్నారు.















సింగరేణిలో పేర్లు మార్చేదెప్పుడు?

5వ పేజీ తరువాయి

సారించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కార్మికులు కోరుతున్నారు.

మారుపేర్లతో వేలల్లో కార్మికులు..

వాసిరెడ్డి సీతారామయ్య. ఏఐటీయూసీ అధ్యక్షుడు



మారుపేర్లతో సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న కార్మికుల సంఖ్య వేలల్లో ఉంది. దశాబ్దాలుగా ఈ సమ స్యకు పరిష్కారం లభించడం లేదు. కార్మి కులకు సొంత పేర్లు వినియోగంలోకి తీసుకు రావాలలని ఇప్పటికే సింగరేణి సీఎండీ దృష్టికి తీసుకెళ్లాం. జనవరిలో చైర్మన్‌తో సమావేశానంతరం పేర్ల మార్పిడి జరిగే అవకాశం ఉంది.

ఆర్టీసీ బస్టాండ్‌కు సంక్రాంతి సందడి







రద్దీగా ఉన్న మంచిర్యాల బస్టాండ్, మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు ఎక్కుతున్న ప్రయాణికులు, కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు

గర్మిళ్ల/మంచిర్యాలక్రైం/కాగజ్‌నగర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల, కుమరం భీం జిల్లాల్లో ఆర్టీసీ బస్టాండ్‌లో సంక్రాంతి పండుగ రద్దీ నెలకొంది. జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగాల నిమిత్తం జిల్లా కేంద్రంలో స్థిర పడిన వారు పండుగకు పల్లెబాట పడుతున్నారు. శనివారం నుంచి 16వ తేదీ వరకు పాఠశాలలకు పండగ సెలవులు ఇవ్వడంతో పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు వారి సొంత ఊర్లకు పయనమవుతున్నారు.

దీంతో శనివారం మంచిర్యాల బస్టాండ్ ప్రయాణీకులతో కిక్కిరిసి పోయింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రద్దీ ఉన్న రూట్లలో బస్సులను సంఖ్యను పెంచి ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తున్నారు. సాధారణ రోజుల్లో హైద్రాబాద్‌లోని జేబీఎస్ బస్‌స్టేషన్ నుంచి 32 బస్సులు నడుస్తుండగా ప్రస్తుతం పండుగ సందర్భంగా అదనంగా మరో 40 బస్సులను నడిపిస్తున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో బస్టాండు, రైల్వే స్టేషన్లు రద్దీగా మారాయి.

రద్దీకి తగ్గట్టుగా బస్సులు..: జనార్ధన్, ఆర్టీసీ డీఎం, మంచిర్యాల



రద్దీకి తగ్గట్టుగా బస్సులు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కువ శాతం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నుంచి రద్దీ ఉంటుంది. అందులోనూ హైదరాబాద్ నుంచి ఎక్కువ రద్దీ ఉండడం వల్ల సిబ్బంది 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు. దగ్గర ఉండి మరీ పూర్తి ఏర్పాట్లు నిర్వహిస్తున్నా. 26 ఎక్స్‌ప్రెస్‌లు 25 నాన్ స్టాప్ బస్సులను ఏర్పాటు చేశాం. 20 మంది సిబ్బందితో పర్యవేక్షిస్తున్నాం. రోజుకు 30 నుంచి 40 లక్షల ఆదాయం సమకూరుతోంది.

ఘనంగా కూడారై నోము

మందమర్రి టౌన్, జనవరి 11(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ధనుర్మాసం సందర్భంగా కూడారై నోమును మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి గోదాదేవి చిత్రపటాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. 650 గంగాలాలతో ఈ నైవేద్యాన్ని సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు సునిల్ శర్మ మాట్లా డుతూ అధిక ధనుర్మాసంలో నోము నోచుకోవడం వల్ల సౌభాగ్యఫలం స్వామి వారి కరుణ కటాక్షాలు ఉంటాయని తెలిపారు.

హాజీపూర్,(ఆంధ్రజ్యోతి): గుడిపేటలోని గోవింద క్షేత్రంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా శనివారం కూడారై పాయసాన్న మహో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంగాళాల్లో 120 లీటర్ల పాలతో ప్రసాద నివేదన వైభవంగా నిర్వహించారు. గుడిపేట బెటాలియన్ కమాండెంట్ వెంకట రాములు, గోనె సతీష్‌రావు, కృష్ణరావు, రాజేష్ పాల్గొన్నారు.



మందమర్రిలో పూజలు చేస్తున్న మహిళలు



అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లేవి?



బారెగూడలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

- ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, బాలింతలు
- తప్పని అవస్థలు
- పట్టించుకోని అధికారులు

> అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం కోసం బాలింతలు, గర్భిణులు వస్తుంటారు. ఇక్కడ పనిచేసే అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలూ మహిళలే. 3-6వయస్సున్న చిన్నారులు గంటలకొద్ది కేంద్రాల్లోనే ఉంటారు. ఇంత మంది అవసరార్థులున్నా జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు. దీంతో చిన్నారులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆయా కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ ఉన్నా ఆయాశాఖల అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.
>
> - బెజ్జూరు

జిల్లాలో చాలాచోట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేని కారణంగా అవస్థలు తప్పడం లేదు. పట్టణ ప్రాంతాల్లో కొన్నిచోట్ల మినహా ఎక్కడా కూడా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ఒకటికి, రెంటికి బయటకి వెళ్లక తప్పడం లేదు. అన్ని కేంద్రాల్లో వసతులు కల్పిస్తున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నా ప్రకటనలకే తప్ప ఆచరణలో అమలు చూపిన దాఖలాలు కనిపించడం లేదని వాపోతున్నారు.

ఇబ్బందులు ఇలా..

అంగన్‌వాడీ భవనాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో చిన్నారులను ఆరుబయటకు తీసుకెళ్తున్నారు. వర్షాకాలంలో విషసర్పాల బారిన పడే అవకాశం ఉంది. పరిసర ప్రాంతాల్లో నివాస గృహాల వారు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏం చేయాలో తోచక అంగన్‌వాడీ కేంద్రాల్లోని సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. టీచర్లు, ఆయాలు సమీపంలోని పరిచయస్థుల ఇండ్లకు వెళ్లుతున్నారు. పాఠశాలల్లో, ఇతర ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాల్లో కొంత పరిస్థితి మెరుగ్గా ఉన్నా అద్దె భవనాల్లో మాత్రం సమస్య తీవ్రంగా ఉంది. దీంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

ఎన్నాళ్లీ పరిస్థితి?

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అన్ని వసతులు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆ దిశగా చర్యలు మాత్రం కానరావడం లేదు. అంగన్‌వాడీకేంద్రాల్లో వసతుల లేమితో అవస్థలు ఎదుర్కొంటున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాలున్నాయి. ఎన్నో ఏళ్లుగా కేంద్రాల్లో సరైన వసతులు లేక నెట్టుకొస్తున్నామని కార్యకర్తలుఆవేదన చెందుతున్నారు.

జిల్లాలో మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు	973
పక్కా భవనాలున్నవి	317
పాఠశాలల్లో కొనసాగుతున్నవి	353
అద్దె భవనాల్లో కొనసాగుతున్నవి	303

జిల్లాలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు	
0-7చిన్నారులు	4898
7-12చిన్నారులు	5695
1-3ఏళ్లలోపు	17,809
3-6ఏళ్లలోపు	20,682
గర్భిణులు	4674
బాలింతలు	4955

250మరుగుదొడ్లు మంజూరు..

ఆడెపు బాస్కర్, జిల్లా సంక్షేమ అధికారి



జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సాక్ష్యం అంగన్‌వాడీ పథకం కింద 250అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ఇందులో 80మరుగుదొడ్లు పూర్తి చేశారు. మరో 25 కేంద్రాలకు మంచినీటి సౌకర్యానికి నిధులు మంజూరు చేశారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్మించే మరుగుదొడ్డికి రూ.36వేలు మంజూరైంది. ప్రస్తుతం సొంత భవనాలున్న వాటికి మాత్రమే నిధులుమంజూరయ్యాయి. అన్నిచోట్ల నిర్మాణం చేసేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపాం.

నేడు ముగ్గుల పోటీలు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కమిటీ కార్యాలయ ఆవరణలో నేడు ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నట్లు డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు తెలిపారు. ఆసక్తిగల మహిళలు ఉదయం 10గంటలకు వ్యవసాయ మార్కె ట్‌కమిటీ కార్యాలయానికి చేరుకోవాలన్నారు. గెలుపొందినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు అందజేస్తామన్నారు.

14న వాంకిడిలో..

వాంకిడి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 14న మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కగ్రౌండ్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆపార్టీనాయకులు ప్రశాంత్ తెలిపారు. మొదటిబహుమతి రూ.6 వేలు, ద్వితీయబహుమతి రూ.3వేలు, తృతీయబహుమతి రూ.1500 ఉంటుందన్నారు.

ఘనంగా హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి

బెజ్జూరు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఆదివాసీభవన్‌లో శనివారం హైమన్‌డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ దంపతుల చిత్రపటాలకి పూలమాలలువేసి ఆదివాసీసంఘం ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సకారాం, బక్కయ్య, రాజారాం, మల్లేష్, రమేష్‌నరేష్, వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.

నియామకం

రెబ్బెన, జనవరి 11 (ఆంధ్రజ్యోతి):సమాచార హక్కు రక్షణచట్టం 2005 జిల్లా ఆర్గనైజర్‌గా గోగర్ల రాజేష్ నియామకమైనట్టు రాష్ట్ర నియామకాల ఇన్‌చార్జి సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండగుర్ల కమలాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచారం హక్కుచట్టం పకడ్బందీగా అమలుకు కృషిచేస్తానని రాజేష్ తెలిపారు. తనపై నమ్మకం పెట్టి కీలక పదవి కట్టబెట్టినందుకు రుణపడి ఉంటానన్నారు.

న్యాయం చేయాలి

జైనూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తన మొదటి భార్య కుమారుడిని రెండవ భార్య హత్య చేసిందని ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ మండలకేంద్రానికి చెందిన ఆత్రం యాదవ్‌రావ్ ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావ్‌కు వినతిపత్రం అందజేశారు. జైనూరు మండలం మార్లవాయిలో డార్ఫ్ దంపతుల వర్ధంతికి వచ్చిన ఎస్పీతో ఆయన తన బాధను వెల్లబోసుకున్నారు. కొద్దిరోజుల నుంచి న్యాయంచేయాలని అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ తనకు న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు.

14న దర్గా భూములకు వేలం

సిర్పూర్(టి), జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతోపాటు డోర్‌పల్లి గ్రామంలో ఉన్న సయ్యద్ తాలీబ్‌అలీషా బాబా దర్గాకు చెందిన భూములను ఈనెల 14న వేలం వేస్తామని దర్గాఅభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ సాలెహిన్ సయ్యాద్ తెలిపారు. మిగితా వివరాలకు 9550572163ని సంప్రదించాలన్నారు.

నష్టపరిహారం అందజేత

పెంచికలపేట, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని దరోగపల్లి గ్రామానికి చెందిన వరిమడ్ల శ్రీనివాస్ గేదె గత నెలలో చిరుతపులి దాడిలో మృతిచెందింది. దీంతో రైతు వరిమడ్ల శ్రీనివాస్‌కు శనివారం ఎఫ్‌బీవో అరవింద్ రూ.10వేల నష్టపరిహారాన్ని అందజేశారు.

గిన్నెధరిలో 11.3డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏజెన్సీమండలాలు చలికి వణికి పోతున్నాయి. శనివారం జిల్లాలోని తిర్యాణి మండలం గిన్నెధరిలో అత్యల్పంగా 11.3డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. సిర్పూర్(యు)లో 11.4డిగ్రీలు, కెరమెరిలో 12డిగ్రీలు, తిర్యాణిలో 12.2డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



స్వామి వారిని దర్శించుకుంటున్న డీడీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని డీడీఎస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగు సత్య నారాయణ శర్మ అన్నారు. శనివారం ఆయన హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయఅర్చకుడు శిరీష్‌శర్మ, సతీష్‌శర్మతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ ప్రహరీ నిర్మాణానికి కాలనీవాసులు 50శాతం ఆర్థిక సాయాన్ని అందిస్తే ప్రభుత్వం తరపు నుంచి 50శాతం మేర నిధుల మంజూరునకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షుడు బాపుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే వంతెనకు అనుమతులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చింతలమానేపల్లి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కృషివల్లనే దిందా వాగుపై వంతెనకు అనుమతులు లభించాయని బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే హరీష్‌బాబు నిత్యం అనుమతుల కోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రితోపాటు అటవీశాఖ మంత్రి వద్దకు వెళ్లి అటవీశాఖకు రూ.69లక్షలు చెల్లించేలా కృషి చేశారన్నారు. దీనివల్లే జనవరి3న వంతెనకు అనుమతులు లభించాయన్నారు. సమావేశంలో నాయకులు మల్లయ్య, నానయ్య, సుశీల్ కుమార్, రామన్న, నవీన్, అంకులు తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు



దుకాణాల్లో తనిఖీ చేస్తున్న ఎస్సై కొమురయ్య

పెంచికలపేట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): నిషేధిత చైనా మాంజాను అమ్మినా, వినియోగించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై కొమురయ్య అన్నారు. శనివారం మండలం లోని పలు దుకాణాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజాతో మనుషులతోపాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. మండలంలోని లోడ్పల్లి గ్రామ యువకులకు ఆయన వాలీబాల్ కిట్లను అందజేశారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అనంతరం మండలకేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816జనవరి 11న జన్మించాడన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధానఅనుచరుడిగా సంచార జాతులైన ఒడ్డెరలు, బోయలు, చెంచు జాతులకు నాయకత్వం వహిస్తూ నల్లమల్ల ప్రాంతంలో బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడని కొనియాడరు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి సజీవన్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మాజీఎంపీపీ మల్లికార్జున్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులు కనకయ్య, హనుమంతు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

- నలుగురికి గాయాలు

బెజ్జూరు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని సలుగుపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద శనివారం 11గంటల ప్రాంతంలో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురెదుగా ఢీకొన్నాయి. ఈఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. శనివారం లంబాడిగూడ గ్రామానికి చెందిన సపావత్‌రాజు, శోభ రాణి దంపతులు బైక్‌పై సలుగుపల్లివైపు వస్తుండగా కాగజ్‌నగర్ మండలం గువ్వలగూడకు చెందిన సనత్‌దాస్, బెజ్జూరు కేజీబీవీలో చదువుతున్న కూతురు సంగీతదాసును ఇంటికితీసుకెళ్తున్నారు. వీరు సలుగుపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. ఇందులో రాజు, సనత్‌దాసుకు తీవ్ర గాయాలు కాగా కాగజ్‌నగర్ పట్టణానికి తరలించి అక్కడి నుంచి కరీంనగర్‌కు తరలించారు. మిగితా ఇద్దరికి స్వల్పగాయాలు కావడంతో కాగజ్‌నగర్ ఆసుప్రతిలో చికిత్స పొందుతున్నారు.

మార్లవాయి అభివృద్ధికి కృషి: ఎంపీ గోడం నగేష్

- హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ తదితరులు



మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేష్

జైనూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మార్లవాయి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. మండలంలోని మార్లవాయిలో శనివారం హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజిబెత్‌కు ఆయన.. కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతిసభలో ఎంపీ ప్రసంగించారు. గతంలో మార్లవాయి గ్రామానికి మంత్రి హోదాలో వచ్చినప్పుడు కనీసం రోడ్డు లేని దుస్థితి ఉండేదన్నారు. రూ.5లక్షలతో రోడ్డు వేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. ఆదివాసుల అభివృద్ధి కోసం తనతండ్రి, మంత్రిహోదాలో తాను అనేకసంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. మార్లవాయిలో వచ్చే ఏడాదిలో కనీసం 14మంది విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారాలని సూచించారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ.. ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ సూచించిన విధంగా ఆదివాసులు తొలుత విద్యకే ప్రాముఖ్యతనిస్తూ.. సంస్కృతీ, సంప్రదాయలను పరిరక్షించుకోవాలని అన్నారు. జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, కెరమెరి మండలాల్లో ఆదివాసులకు పట్టాలు మంజూరయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావ్ మాట్లాడుతూ హైమన్ డార్ఫ్ స్ఫూర్తితో ఆదివాసీగ్రామాల్లో అనేకసేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జైనూరులో ఇటీవలే 32మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశామన్నారు. వర్ధంతి సభలో విద్యార్థినులుచేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఖానాపూర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్త, ఏఎస్పీ చిత్రరంజన్, ఏటీడీవో రమాదేవి, జిల్లా మేడి మేస్రాం దుర్గుపటేల్, సార్మేడీ జుగునాక దేవరావ్, మాజీ సర్పంచులు మడావి భీంరావ్, కనక ప్రతిభ, మార్లావాయి డార్ఫ్ యువజన సంఘం సభ్యులు మధు, కనక వెంకటేష్, తహసీల్దార్ ఆడ బిర్షావ్, జైనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, తదితరులు పాల్గొన్నారు.



డార్ఫ్ దపంతులకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు



సభలో నృత్యం చేస్తున్న ఆదివాసీ విద్యార్థినులు

మోసంలో సంక్రాంతి సంబరాలు



కాగజ్‌నగర్‌లో భోగి మంట వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కాగజ్‌నగర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం మోసం గ్రామపంచాయతీలోని ఆరెగూడ జడ్పీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలువేశారు. అనంతరం ముగ్గుల పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెబ్బెన:మండలంలోని గంగాపూర్ కేజీబీవీలో సంక్రాంతి సంబరాలు నిర్వహించి బోగిమంటలు వేశారు. కార్యక్రమంలో ఎస్‌వో పద్మ, ఉపాధ్యాయులు రజిత, హిమబిందు, స్వప్న, గీత కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.



రెబ్బెనలో భోగి మంటలు వేస్తున్న విద్యార్థులు

నేత్రపర్వంగా శ్రీలక్ష్మీ నారాయణస్వామి కల్యాణం

కాగజ్‌నగర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో స్వామివారి కల్యాణం కన్నుల పండువ జరిగింది. వేదపండితులు మహేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో పండితులు శశాంక్ ద్వివేది, బానుప్రకాష్, శివ కళ్యాణ తంతు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని వివిధవార్డుల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ముక్కోటి ఏకదశి పండుగను పురస్కరించుకొని కల్యాణం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి 108రకాల మహానైవేద్యం, పల్లకిసేవ, శ్రీచక్రస్నానం, పవలింపు సేవా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కట్టు ప్రసాద్, డీవీవీ సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ దీపాల అలంకణలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం

కోనేరు కోనప్ప చిత్రపటానికి క్షీరాభిషేకం



చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

బెజ్జూరు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్తిడి నుంచి సలుగుపల్లి వరకు రూ.3కోట్లతో తార్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో శనివారం గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్ర మంలో యువకులు, కోనేరు అభిమానులు పాల్గొన్నారు.

5లీటర్ల గుడుంబా స్వాధీనం

కాగజ్‌నగర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ క్యాంపు5లో గుడుంబా కేంద్రంపై శనివారం ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 150లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు గుడుంబా తయారు చేస్తున్న సుధాకర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఘనంగా పెర్సాపేన్ ఉత్సవాలు

సిర్పూర్(యు), జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆత్రం వంశీయుల పెర్సాపేన్(పెద్దదేవుడు) పుణ్యక్షేత్రంలో శనివారం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉత్సవాల్లో భాగంగా పెద్దదేవుడిని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా పెర్సాపేన్‌కు ఆదివాసీలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మహరాష్ట్రలోని చంద్రపూర్, నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయులు హాజరయ్యారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఆత్రం వంశీయుల కులగురువు ఆత్రం లింబారావు కటోడ,ఆత్రం శ్రీరావ్ రాజా, ఆత్రం బల్వంత్‌రావు పటేల్, ఆత్రం జ్యోతిరాం, దుర్వ మోతీరాం పటేల్, దుర్వ హన్నుపటేల్, సోయం చిత్రు తదితరులు పాల్గొన్నారు.



పెర్సాపేన్‌కు పూజలు చేస్తున్న ఆదివాసీలు